## సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిద్దిపేట సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సోషల్ మీడియాలో ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేయడం కాని డిపిగా పెట్టుకోవద్దని..డిపిగా పెట్టుకుంటే ఆ ఫోటోకు లాక్ వేయాలని సీపీ డా॥అనురాధ సూచించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చాలా మంది ఫ్యామిలీ ఫోటోలు, పిల్లల ఫోటోలు సరదాగా సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని చెప్పారు. దీంతో సైబర్ నేరగాళ్లు యాక్ చేసి రకరకాలుగా వాడుకుంటున్నారని తెలిపారు. పిల్లలు కుటుంబ సభ్యుల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందన్నారు. ఫోటోలకు ప్రైవసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సన్నిహితులు, పరిచయస్తులు, పదరాని వారు వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా బాధ్యతగా ఉండాలని సీపీ తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రైతుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి

**బెజ్జంకి, జులై 9, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో రైతులకు మేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను హామీ లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పార్టీ మండల అధ్యక్షులు కోలిపాక రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర మల్లేశం, దొమ్మటి రాములు, ముస్కె మహేందర్, కొత్తపేట రామచంద్రం,నంగా రవి, వేముల శంకర్, గంప రవికుమార్, శీలం వెంకటేశ్వర్లు, ఒగ్గు కనకయ్య, రాజిరెడ్డి, గండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** లింగ నిర్ధారణ పరీక్షలుచేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి, మల్టి మెంబర్ కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి జిల్లాలో పిసి పిన్‌అండ్ డిటి చట్టం అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 125 స్కానింగ్ కేంద్రాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, కొత్తగా 11 కేంద్రాలకు ధరఖాస్తులు చేసుకున్నారని, రెన్యూవల్‌కు 13 కేంద్రాలు ధరఖాస్తు చేసుకున్నాయని డిఎంఆండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రి దేవి వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 3 నుంచి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, 1 లక్ష రూపాయల జరిమానాలు విధిస్తారని కలెక్టర్ హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరకుండా పర్యవేక్షించేందుకు జిల్లా కమిటి సభ్యులతో టాస్క్‌ఫోర్స్ కమిటి ఏర్పాటు చేసి స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ గాయత్రిదేవిని ఆదేశించారు. సమావేశంలో పిసిపిఎన్ అండ్ డిటిస్టికర్స్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రూపేష్, రెడ్ క్రాస్ చైర్మన్ వనజరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ నిర్మల, పిఓ యంసి హెచ్ డాక్టర్ మనోహర్‌రెడ్డి, డమోప్రసాద్, వీర కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు కళాశాలలో అదనపు కలెక్టర్ తనిఖీ

### -శానిటేషన్ స్థితిపై అసంతృప్తి-వంట ఏజెన్సిని మార్చాలని ఆదేశం



జెఎన్‌టియు కళాశాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

**పుల్కల్, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ మాధురి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించారు. కళాశాలలో చట్నీలో ఎలుక తిరిగినట్లు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విద్యార్థులు భోజనం సరిగ్గా చేయడం లేదని, శానిటేషన్ పరిస్థితి సరిగాలేదని కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ మంగళవారం కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో శానిటేషన్ పరిస్థితిపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట ఏజెన్సిని మార్చాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. వంటగది అపరిశుభ్రంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అందోల్ ఆర్‌డిఓ పాండు, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ధర్మేందర్, అధికారులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి రైల్వేస్టేషన్ పనులు ప్రారంభించాలి



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 9, ప్రభాతవార్త:** కొమురవెల్లి రైల్వేస్టేషన్ పనులు ప్రారంభించాలని,ప్రసాద్ పథకంలో కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని చేర్చి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లోని అయన స్వగృహంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎక్కడ దేవి మధు యాదవ్, వినయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### నేడు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో

## శాంతియుత సత్యాగ్రహ దీక్ష

**మెదక్ మున్సిపాలిటీ, జూలై 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గత శాసన సభ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర పిలుపు మేరకు ఈ నెల 10వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల నుండి 5 గంటలవరకు కలెక్టరేట్‌వద్ద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శాంతియుత సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రతి కౌలు రైతులకు సంవత్సరానికి రూ.15,000 వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రతి వ్యవసాయ కూలీకి సంవత్సరానికి రూ.12,000 వారి ఖాతాల్లో జమ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్‌ఎన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

ఝరాసంగం, జులై 9, ప్రభాతవార్త: రోడ్డుపై వెళుతున్న వాహనాలను ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. వాహనాలలో తరలిస్తున్న సమాగ్రిని క్షుణంగా పరిశీలించి వాహనాలు పత్రాలు, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో సీజనల్ వ్యాధులు డయేరియా, డెంగ్యూ ఇతరాత్ర వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటుచేయలన్నారు. ఎవరైనా డయేరియాతో బాధపడుతున్నట్లు తెలిస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని జరగకుండా చూడాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలలో, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చేతుల శుభ్రతపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్‌వాడీలు, పాఠశాలలో, గ్రామ పంచాయతీలలో ఓఆర్ఎస్, జింకు టాబ్లెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీటిలో క్లోరినేషన్ ప్రక్రియ సైతం నీటి సరఫరా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా డయేరియాతో బాధపడుతున్నట్లు తెలిస్తే లైన్‌లిస్టును సిద్దం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్‌కు, తహసీల్దార్, ఎంపిడికు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో సీజనల్ వ్యాధుల బారినపడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఎంఅడ్ హెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

**నేషనల్ హైవేకు ఇరువైపుల మొక్కలు నాటాలి**

మిట్టపల్లి నుంచి జిల్లా పరివాహక గ్రామాల వరకు 14 గ్రామాలలో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పూర్తయిన రోడ్డు వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పెట్టేందుకు అధికారులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. జిల్లాలోని నేషనల్ హైవే నిర్మాణ ప్రాంతమైన మిట్టపల్లి నుంచి జిల్లా పరివాహక ప్రాంత వరకు రోడ్డు వెంబడి అవెన్యూ ప్లాంటేషన్‌పై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 వేల మొక్కలు నాటేందుకు ఆస్కారం ఉందన్నారు. మొక్కలు నాటే ప్రాంతాలకు అటవీశాఖ అధికారులు మొక్కలను రవాణా చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడం పూర్తి బాధ్యత గ్రామ పంచాయతీ అధికారులదేనని తెలిపారు. నాటి మొక్కలు ఎపుగా పెరిగేలా చూడాలన్నారు. సమావేశంలో వివిధశాఖల అధికారులు, నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫిరాయింపులను ప్రోత్సహించలేదా ?

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**గజ్వేల్, జులై 9 (ప్రభాతవార్త):** ఫిరాయింపులు ప్రోత్సహించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఘాటుగా విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞ గార్డెన్‌లో నిర్వహించిన బిజెపి కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఫిరాయింపులు ప్రోత్సహించి కాంగ్రెస్ శాసనసభ పక్షాన్ని టిఆర్ఎస్‌లో విలీనం చేసుకోలేదా అని విమర్శించారు. బావ, బావమరుదులు ఢిల్లీలో సన్నాయి నొక్కులు నొక్కుతూ పార్టీల ఫిరాయింపులపై మాట్లాడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ పదమే గిట్టని అప్పటి స్పీకర్, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు కెఆర్.సురేష్‌రెడ్డి వారి పక్కన ఉండడం ధరిద్రాన్ని పక్కన పెట్టుకున్నట్లేనని, తెలంగాణ ఉద్యమంలో పనిచేయని నాయకులను నెత్తిన ఎత్తుకున్నారని, సైకిల్ గుర్తుపై గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లాంటి వారిని పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు కట్టబెట్టిన కెసిఆర్ నేర్పిన విద్యనే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్నట్లు విమర్శించారు. రాజకీయ విలువలు, భారత రాజ్యాంగం గురించి మాట్లాడితే ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు. ఢిల్లీలో ఇండియా గేట్‌వద్ద ముక్కు నేలకు రాసిన తెలంగాణ ప్రజలు కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులను విశ్వసించరన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వందల కోట్లు పంచిపెట్టినప్పటికీ సిరిసిల్లలో కెటిఆర్‌కు, సిద్దిపేటలో హరీష్‌రావుకు, గజ్వేల్‌లో కెసిఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు. వీరంతా చరిత్రలో సంస్కార హీనులుగా నిలిచిపోతారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గురువారెడ్డి, నందన్‌గౌడ్, జశ్వంత్‌రెడ్డి, టేకులపల్లి రాంరెడ్డి, మనోహర్‌యాదవ్, ఎల్కంటి సురేష్, సింగం సత్తయ్య, బండారు మహేష్, టేకులపల్లి బాల్‌రెడ్డి, లక్ష్మినర్సింహారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగు ముదిరాజ్, వడ్డేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



బైక్ రైడ్ చేసిన యువకులు

## రంగనాయకసాగర్‌పై బైక్ రైడ్ చేసిన యువకుల అరెస్టు

**చిన్నకోడూరు, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్ శివారులోని రంగనాయక సాగర్ పై బైక్ రైడ్ చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ మంగళవారం తెలిపారు. సిద్దిపేట పట్టణానికి చెందిన కొత్తిపల్లి పవన్(19), రాజమోని ప్రణీత్(22), అడెపు సాయికృష్ణ(19)లు రెండు రోజుల క్రింత రంగనాయకసాగర్ ప్రాజెక్టుపై ఒళ్లు గగుర్పొడిచేలా బైక్ రైడ్ చేస్తూ ఇతర వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదురాగా ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు, పరిసరా ప్రాంతాలలో ఎవరైనా బైక్ రైడింగ్ చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రంగనాయకసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాల నిఘాను పటిష్టం చేయడం జరుగుతుందన్నారు.

## బెల్ట్ షాప్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి



స్వాధీనంచేసుకున్న మద్యంతో పోలీసులు

**మర్కుక్, జులై 9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామ చౌరస్తాలో ఎస్.శ్రీనివాస్ ఎలాంటి అనుమతులు లేకుండా కిరాణా షాపులో మద్యం విక్రయిస్తున్నాడని సమాచారంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. షాపులో విక్రయిస్తున్న బీర్లు,విస్కీ, లిక్కర్ బాటిళ్లు మొత్తం 128లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ పోలీస్‌కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా, బెల్ట్ షాపులు నడిపినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమ వ్యాపారాలు చేసినా, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అమ్మినట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్‌ఫోర్ అధికారులకు 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలో క్రీడామైదానాలు కరవు

### విద్యార్థుల భవిష్యత్తుతో ఆట..లా?
### విద్యార్థుల్లో కొరవడుతున్న మానసికోల్లాసం

**నారాయణఖేడ్, జూలై 9 ప్రభాతవార్త:** నేటి ఆదునిక ప్రపంచంలో పెద్ద పెద్ద విద్య సంస్థలు రంగ ప్రవేశం చేయడంతో మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం కానీ ఆ విద్యసంస్థల కారణంగా క్రీడలకు విద్యార్థిని, విద్యార్థులు ఆటలు ఆడలేక దూరమవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కీడ్రా మైదనాలు కరువయ్యాయి. విద్యార్థులు ఎదిగే వయసుతోపాటు క్రీడలు అంతే అవసరమని ఒకపక్క మేదావులు విద్యావేత్తలు చెబుతున్నారు. ప్రైవేట్ సంస్థల పుణ్యమా అని విద్యార్థులకు క్రీడలు ఆడాలని ఆసక్తి ఉన్న మైదానాలు లేక పోవడం, పుస్తకాలతోనే కుస్తీ పడాలన్న ప్రైవేట్ విద్యా సంస్థల నిర్ణయంతో నేటి విద్యార్థులు క్రీడలకు దూరం కావల్సిన పరిస్థితి నెలకొందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంస్థల డబ్బులకు ఆశపడి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా విద్యార్థుల భవిష్యత్ శాపంగా మారుతోంది. ఉల్లాసంగా సాగాల్సిన బాల్యం రోజు రోజుకు భారం అవుతోంది. పుస్తకాలతో కుస్తీపడుతు చేతులు ఆలసిపోతున్నాయి. బడి అంటేనే వామ్మో అంటున్న విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆటలు ఆడుకోవడానికి నారాయణఖేడ్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో ప్రైవేట్ పాఠశాలలకు కనీసం 100 గజాల స్థలం కూడా క్రీడా మైదానాలకు కేటాయించిన దాఖలాలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల నిబంధనాల ప్రకారం ఆట స్థలాలు లేవు, ఆట స్థలం లేనిది ప్రభుత్వం ఎలా అనుమతి ఇచ్చిందనే సందేహం ఎవరికైనా రావచ్చు కానీ, విద్య శాఖ అధికారుల అవినీతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వరంగా మారింది. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనాలు కాగితాలకే పరిమితం చేస్తూ ఎలాంటి వసతులు లేకున్నా పాఠశాలలకు అనుమతి ఇస్తున్నారు.

నారాయణఖేడ్ పట్టణంతోపాటు మండల కేంద్రాల్లో ప్రతి సంవత్సరం నూతనంగా అనే కంగా పుట్టగొడుగుల్లా పాఠశాలలు వేలుస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చాలా మందికి కంటి సమస్య చిన్న వయసులోనే వస్తుంది. ప్రతి పాఠశాలలో శిక్షణ పొందిన పీఈటీ ఉండాలి కాని చాలా పాఠశాలల్లో పీఈటీలు ఉండరు. నారాయణఖేడ్ పట్టణంతో పాటు నియోజకవర్గంతో ఆయా మండల కేంద్రాల్లో 70 శాతం పిల్లలు ఆడుకోవడానికి క్రీడా మైదానాలులేవు. విద్యార్థులు ఉదయం 8 గంటలకు కాలేజీకి పాఠశాలలకు వస్తే రాత్రి 6 , 7 గంటల వరకు పుస్తకాలతోనే కుస్తీపడుతున్నారు. వారికి తేలియకుండానే ఎంతో మానసిక ఒత్తిడికి లేనవుతున్నారు.

**ప్లే గ్రౌండ్‌లకు ఉండాల్సిన నిబంధనలు...**

నిబంధనాల ప్రకారం ప్రభుత్వం గుర్తించిన ప్రతి ప్రైవ్రేట్ పాఠశాలలకు పట్టణంలో వెయ్యిఫీట్లు, గ్రామీణ ప్రాంత పాఠశాలలకు రెండు వేల ఫీట్లు ఆట స్థలం ఉండాలి. స్థలం తక్కువగా ఉంటే పాఠశాల భవనం లోనే ఇండోర్ ఆటల కోసం ఏర్పాటు చేయాలి. దీంతో పాటు పాఠశాల సమీపంలో ఏదైనా ప్రభుత్వ ఆట స్థలాలు పార్కులు ఉంటే లీజుకు తీసుకోవాలి. తప్పని సారిగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆటలకు ఖచ్చితంగా ఏర్పాట్లు జరగాలి. విద్యార్థులకు ఆటలలో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణ పొందిన పీఈటీలను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఒకసారి గుర్తింపు వచ్చిందంటే చాలు ఇక ఆ పాఠశాలలను కాలేజీలను విద్యాశాఖ అధికారులు ముట్టుకోవడంలేదు.

గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆట స్థలం లేకున్నా ఉన్నట్లు దొంగ కాగితాలు సమర్పించి అనుమతి పొందుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు క్రీడా మైదానాలు ఉండేలా చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



బైక్ దొంగను అరెస్టు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

## బైక్ దొంగ అరెస్టు..నాలుగు మోటార్ సైకిళ్ల స్వాధీనం

**సిద్దిపేట అర్బన్, జూలై 9, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్లను దొంగిలించిన నిందితున్ని అరెస్టు చేసి రూ.1లక్ష 75 వేల విలువ చేసే నాలుగు మోటార్ సైకిళ్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ బి.ఉపేందర్ తెలిపారు. సీఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపాక మండలం మర్పడ్గ గ్రామానికి చెందిన పబ్బోజు రమేష్(36) మోటారు సైకిళ్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో టి.శ్రీనివాస్‌కు చెందిన మోటారు సైకిల్ చోరికి గురైనట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో కరీంనగర్ రోడ్డు రంగీలా దాబా వద్ద రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా పబ్బోజు రమేష్ పోలీసు చూసి మోటారు సైకిల్‌లో పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా మోటార్ సైకిళ్ల దొంగతనం చేస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. గతంలో సైతం బైక్ దొంగతనాలు చేసి జైలుకు వెళ్లివచ్చాడని తెలిపారు. కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో, సిద్దిపేట పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లిలో మోటార్ సైకిళ్లను చోరి చేసినట్లు వివరించారు. నాలుగు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మోటారు సైకిళ్ల దొంగను పట్టుకొని నాలుగు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్న సీఐ ఉపేందర్‌తో పాటు కానిస్టేబుళ్ల ప్రశాంత్‌రెడ్డి, లింగములను ఏసీపీ మధు అభినందించారు.

## అక్రమంగా డంప్ చేసిన ఇసుక స్వాధీనం



ఇసుకను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అక్కన్నపేట, జూలై 9, ప్రభాతవార్త:** మల్లంపల్లి గ్రామ శివారులో రంగారెడ్డి స్థలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా 40 టన్నుల ఇసుకను అక్రమంగా డంపు చేయడంతో నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, అక్కన్నపేట పోలీసులు దాడి చేసి మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అక్కన్నపేట పోలీసు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరం, మట్టి అక్రమంగా రవాణా చేసిన నిల్వ చేసిన చర్యలుతప్పవని టాస్క్‌ఫోర్సు పోలీసు అధికారులు హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అఫీసర్స్ 8712667445, 8712667447, 8712667446కు సమాచారం అందించాలన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యా యత్నం-నిమ్స్‌లో చికిత్స

### -మెరుగైన చికిత్సకు మంత్రి ఆదేశం

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని రాయికోడ్ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని సోమవారం పాఠశాలలోని వసతి గృహం భవనంపై నుంచి పడిన సంఘటనపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. భవనంపై నుంచి పడి గాయాలకు గురైన బాలికను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి సంగారెడ్డి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు బాలికను మెరుగైన చికిత్స అందించేందుకు హైద్రాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## బెల్టుషాప్ నిర్వహిస్తున్న దాబా యజమానిపై కేసు

**కోహెడ, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బస్వాపూర్‌లోని కనకదుర్గ దాబాలో దాబా యజమాని తాటిపాముల శ్రీనివాస్(47) ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్‌షాపు నడుపుచు మద్యం సేవించడానికి సహకరిస్తున్నారని తెలియడంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, కోహెడ పోలీసులు మంగళవారం దాడి చేశారు. దాబాలో బీర్లు, విస్కి సీసాలు, లిక్కల్ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కోహెడ పోలీసు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**నంగునూర్, జూలై 9, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాల కావడంతో అసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలో మంగళవారం జరిగింది. పరకాల గ్రామానికి చెందిన విజయ్‌కుమార్(35) సిద్దిపేటలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ ఇంటిగ్రేడెట్ బాలుర హాస్టల్‌లో పని చేస్తున్నారు. రోజు మాదిరిగా హుస్నాబమాద్ నుంచి సిద్దిపేటకు మోటారు సైకిల్‌పై వస్తున్న క్రమంలో బద్దిపడగ బస్టాండు వద్ద ట్యాంకర్ ను ఢీ కొట్టడంతో రోడ్డుపై పడిపోయారు. దీంతో తీవ్ర గాయాలకు గురైన బాధితున్ని చికిత్స నిమిత్తం 108లో అసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందినట్లు రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## హత్యాయత్నం చేసిన ఇద్దరు నిందితుల రిమాండ్

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** టెంట్ హౌజ్‌లో సామానులు ఉపయోగించుకున్నవారిని డబ్బులు అడిగినపాపానికి యజమానిని హత్యాయత్నం చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రాజబోయిన రాజు తెలిపారు. సిఐ కథనం ప్రకారం... కోహీర్ మండల పరిధిలోని మద్రి గ్రామానికి చెందిన దిగ్వాల్ రామరాజు (32) వద్ద టెంట్‌హౌజ్ సామానులకు తీసుకుని డబ్బులు అడిగిన రామరాజును మంగళవారం గ్రామానికి చెందిన నాయికిని జగన్నాథం (46), నాయికిని శ్రీనివాస్ (37)లు హత్యాయత్నం చేశారు. రామరాజుపై దాడి చేయడంతో తలపై బలమైన గాయాలు అయ్యాయన్నారు. రామరాజుపై హత్యాయత్నం చేసిన జగన్నాథం, శ్రీనివాస్‌లను అరెస్టు చేసి రిమాండ్కకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.

## యువతి ఆత్మహత్యకు ప్రేరేపించి ఇద్దరు మహిళలపై కేసు

**వెల్దుర్తి, జూలై 9 ప్రభాతవార్త:** కౌడె పావని ఆత్మహత్యకు ప్రేరేపించిన ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఆత్మహత్యకు కారణమైన ఇద్దరు మహిళలను కొట్టి చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకున్న మరో ఐదుగురిని మంగళవారం జైలుకు పంపడం జరిగిందని ఎస్ఐ నవతాగౌడ్ తెలిపారు. వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని శేరిల గ్రామానికి చెందిన పావని ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో చింతాకుల మంజుల, కౌడె బాలమ్మలపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ మహిళలను కొట్టిన కేసులో ఐదుగురు చేకూరి రమేష్, కుర్మ మహిపాల్, కౌడె యాదగిరి, కౌడె కొమురయ్య, కౌడె చిన్నమల్లయ్యలపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని వివరించారు. చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**మెదక్ మున్సి పాలిటీ, జూలై 9 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలోని పలు సమస్యలను పరిష్కరించాలని మెదక్ కమీషనర్ జానకిరామ్ సాగర్‌కు మంగళవారం మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురికాకుండా నీరు నిల్వ లేకుండా మురుగు కాలువలను పరిశుభ్రంగా చేయాలని అన్నారు. ముఖ్యంగా గుంతలుగా మారిన రహదారులన్నింటినీ సురక్షితంగా ప్రయాణించేందుకు రహదారులను తీర్చిదిద్దాలని తెలిపారు. అన్ని కాలనీలలో మంచినీటి సరఫరా చేయాలని, మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాలని, బోరు ద్వారా అందించే నీటిని వేరు వేరుగా అందించాలని తెలిపారు. పట్టణానికి మంచి నీటిని సరిఫరా చేసే పంప్‌హౌజ్ వద్ద మురికి నీరు కలవకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో గల అన్ని స్మశాన వాటికల్లో అన్ని రకాల సదుపాయాలకు ఏర్పాటు చేయాలని, చిల్డ్రన్ పార్కులను అందుబాటులో తీసుకురావాలన్నారు. డబుల్ బెడ్‌రూం వద్ద మౌలిక వసతులు కల్పించాలని, పట్టణంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, స్థానిక జూనియర్ కళాశాలలో వాకర్స్‌కు లైట్లను ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు పిడి. ఆనందం, యాజం నాగభూషణం, జీవరత్నం, బాలేశ్వర్‌గౌడ్, నరహరి, దయాసాగర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


చిన్న పిల్లల బరువు తూకం వేస్తున్న దృశ్యం

**తొగుట, జూలై 9, ప్రభాతవార్త :** తొగుట మండల పరిధిలోని బండారు పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం గ్రోత్ మేళ నిర్వహించారు. ఈ సందర ్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక అహారం అందిస్తే అరోగ్యంగా ఉంటారని తెలిపారు. పౌష్టిక అహారం లోపానికి గురికుండా ఉండేందుకు చంటి పిల్లల తల్లులు ప్లిలను వయసుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలన్నారు. తల్ల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు గ్రోత్‌మేళపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అశ వర్కర్లు, అయాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దప్ప వరకవి జయంతి


సిద్దప్ప వరకవి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** గోల్కొండ రాజుల అస్థాన కవి, రచయిత, తత్వవేత్త శ్రీ శ్రీ సిద్దప్ప వరకవి రాజయోగి 121వ జయంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కుమ్మరి శాలివాహన సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సిద్దప్ప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిద్దప్ప స్ఫూర్తితో కుమ్మర శాలివాహనులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. కుమ్మర శాలివాహనులు ఐకమత్యంతో ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు బెక ్కంటి భీమయ్య, ఉపాధ్యక్షులు ఇటికాల స్వామి, ప్రధాన కార్యదర్శి నాంపల్లి సమ్మయ్య, నాయకులు మొండయ్య, ఐలయ్య, రాజయ్య, ప్రభాకర్, బుచ్చయ్య,శ్రీనివాస్,సతీష్, యాదవ సంఘం నాయకులు గొర్ల అయిలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఘన సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**సిద్దిపేట అర్బన్, జూలై 9, ప్రభాతవార్త:** గుజరాత్‌లోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చదువుకున్న పాఠశాలలో ఏడు రోజుల పాటు విజన్ వికసిత భారత్ ప్రేరణ కార్యక్రమానికి ఎంపికై పర్యటన ముగించుకొని వచ్చిన సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మీర్జాసపురాను మంగళవారం ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులకు అటలు పాటలతో పాట మానవతా విలువలు అక్కడి చారిత్రాత్మక ప్రదేశాల పై పూర్వీకులు చేసిన కృషి పై విద్యార్థికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సునీత, అనిల్‌కుమార్, రాజేందర్, రమాదేవి, నాగయ్య,అంజనేయులు, సరిత పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు

**వెల్దుర్తి, జూలై 9 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఆషాఢమాసంలో బోనాల ఉత్సవాన్ని వెల్దుర్తిలో శ్రీరేణుక ఎల్లమ్మకు గౌడ కులస్తుల భారీగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాన్ని ప్రతి ఏటా బోనాల ఊరేగింపును నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం వెల్దుర్తిలో శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


బోనాల ఊరేగింపు దృశ్యం

# రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**అమీన్‌పూర్, జూలై 9 ప్రభాతవార్త:** రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఈర్ల రాజులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమీన్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని వెంటనే బేషరతుగా మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి రూ. 15 వేలు అందించాలని, అదే విధంగా తెలంగాణలో ప్రధానమంత్రి పంటల భీమా యోజన వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేని ఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో పంట సాగు చేసిన ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్, రబీ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఉప అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు అంజిరెడ్డి, శ్రీహరి లత, సంధ్య, శంకర్, పెద్ద వీరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


మాట్లాడుతున్న బట్టు అంజిరెడ్డి

## కాంగ్రెస్ అధికారంలో రైతులకు తప్పని ఇబ్బందులు

**-డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇబ్బందులు తప్పడంలేదని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లు ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వర్షాలు కురువకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయని, రైతులకు సకాలంలో రైతుబంధు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు అందించి ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ యువత ఉపాధ్యక్షుడు జుబేర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు విల్లాసాగర్ బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, రైతు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, కనకయ్య, చంద్రశేఖర్, అనిల్, శ్రీనివాస్, నగేష్, కిష్టయ్య, లక్ష్మణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన వెల్ఫేర్ అసోసియేషన్


ఎమ్మెల్యే గూడం మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికలైన కార్యవర్గం మంగళవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాద పూర్వంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మాణిక్యరెడ్డి, రమేష్‌బాబు, జలములు బాలరాజు, అంజయ్య, కృష్ణ, వీరశెట్టి, సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, ప్రభు గౌడ్, చక్రవర్తి, రాజు, కోటేశ్వర్‌రావు, భాస్కర్, మోహన్‌రెడ్డి, రాజేశ్వర్, నాగభూషణం, లింగం, శ్రీధర్, వసీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను తీసుకోవాలి

**టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను వెంటనే పునరుద్దరించాలని టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో హెడ్‌మాస్టర్‌లకు పాఠశాలల నిర్వహణ ఇబ్బందికరంగా తయారైందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పట్ల జాగ్రత్తలు తీసుకోవాలంటే హెడ్ మాస్టర్‌కి పాఠశాల పరిశుభ్రత విషయంలో గతంలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పునరుద్దరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కృతజ్ఞత సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు

**మర్కుక్, జూలై 9 (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌లో మంగళవారం నిర్వహించిన బిజెపి కృతజ్ఞత సభకు మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు రాంరెడ్డి, మండల ఇంచార్జ్, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్‌రావు విజయం సాధించిన సందర్భంగా ఈ సభను నిర్వహించడం జరిగిందని తెలిపారు. సభకు తరలివెళ్ళిన వారిలో తాజా మాజీ సర్పంచ్ స్వరూప మల్లేశం, మాజీ ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, నాయకులు సత్యం, సింగ్, తదితరులు ఉన్నారు.


కృతజ్ఞత సభకు తరలివెళ్తున్న మర్కుక్ బిజెపి నేతలు


నిర్మలాజగ్గారెడ్డిని కలిసిన ఆంజనేయులుగౌడ్ తదితరులు

## నిర్మలా జగ్గారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నిర్మలాజగ్గారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ మర్యాధ పూర్వకంగా కలిశారు.ఈ సందర్మంగా రాష్ట్ర టీజీఐఐసి కార్పొరేషన్ చైర్మన్‌గా నిర్మలాజగ్గారెడ్డి నియమితులైనందున ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నర్సాపూర్ కోర్టులో ఎజిపిగా సుధాకర్

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త :** నర్సాపూర్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఇంచార్జీ అసిస్టెంట్ గవర్నమెంట్ ఫ్లీడర్ (ఏజిపి) గా సుధాకర్ నియామకం అయ్యారు. నర్సాపూర్ జూనియర్ సివిల్‌జడ్జికోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్న పి. సుదాకర్ న్యాయవాదికి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇంచార్జీ అసిస్టెంట్ గవర్నమెంట్ ఫ్లీడర్ (ఏజిపి) గా విధులు నిర్వహించుటకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ మేరకు సోమవారం ఉత్తర్వులను స్వీకరించిన పి.సుధాకర్ న్యాయవాది నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ఫ్లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఆయన విధులను నిర్వహించడం జరిగింది..తనను ఏజిపి గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈసందర్భంగా ఏజిపి సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 12న నర్సాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త :** ఈ నెల 12 న శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిఫల్ కార్యాలయం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ వైద్యశిభిరం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుంది. ఈఉచిత మెగా వైద్య శిబిరం మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సహకారంతో బాచుపల్లి మమత హాస్పటల్ అధ్వర్యంలో అన్నిరకాల రోగాలకు ఉచిత వైద్యం అందించి ఉచితంగా మందలను అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో బిపి ఈసీజి, జిఆర్‌బిఎస్ వంటి పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు.ఈ వైద్యశిభిరం ద్వార డాక్టర్ల సలహా మేరకు ఆపరేషన్‌లు అవసరమున్న వారికి మందులతోపాటు ఉచితంగా ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిభిరానికి మంచి అనుభవజ్ఞులైన వైద్య స్పెషాలటీ డాక్టర్ల బృందం వస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ పట్టణంతో పాటు పరిసరా గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వైద్యశిభిరానికి వచ్చి జయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**గజ్వేల్ టౌన్, జూలై 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పన్నెండు సంవత్సరాలుగా విద్యాబోధన చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్వేల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల విద్యాబోధన ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 12 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యాబోధన చేసి బదిలీపై వెళ్ళడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, బోయిని రామచంద్రం, గజ్వేల్ నరేందర్‌రెడ్డి, బిక్షపతి, బాలయ్య, రామచంద్రం, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రామకృష్ణ, నరేష్‌కుమార్, పద్మ, విజయలక్ష్మి, జావేదున్నబేగం తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి : వంటేరు

**గజ్వేల్, జూలై 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ పథకాల కింద సుమారు రూ.200 కోట్లను గత కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నియోజకవర్గంకు మంజూరు చేసిన నిధులు వెనక్కి తీసుకోవడం సిగ్గుచేటని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను వెనక్కితీసుకుందన్నారు. బస్టాండ్‌ల అసంపూర్తి నిర్మాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, గజ్వేల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గాన్ని చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. కొండపోచమ్మసాగర్, రంగనాయక సాగర్ ఎండిపోతున్నా సాగర్‌ల కింద కాలువల నిర్మాణం జరగాల్సి ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి గజ్వేల్ అభివృద్ధిని తుంగలో తొక్కుతుందన్నారు. తూప్రాన్ రింగ్‌రోడ్డు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు అసంపూర్తిగా ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదా అన్నారు.

నెల రోజుల్లో పెండింగ్ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ పనులు పూర్తి చేయకుంటే రోడ్ల పై కూర్చుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, రహీం, అత్తెల్లి శ్రీనివాస్, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, తలకొక్కుల దుర్గాప్రసాద్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, స్వామి, ఎల్లం, బాలకిషన్, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, గొడుగు స్వామి, అహ్మద్, పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, పాల రమేష్‌గౌడ్, కరీం, పట్టణ వార్డు కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలి డబ్బులు అందని ఉపాధి కూలీలు

**మద్దూర్, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసి మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా కూలీలకు డబ్బులు రావడంలేదు. చేసిన కూలీ డబ్బులు రాకపోవడంతో ఉపాధి హామీ కూలీలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీ డబ్బులు రావడం లేదని అధికారులను, ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగితే పై నుంచి డబ్బులు రాలేదు తామేమి చేస్తామని దురుసుగా సమాధానం ఇస్తున్నారని కూలీలు వాపోతున్నారు. కూలీలు 90 నుంచి వంద రోజులు పని చేస్తే పని దినాలను మాస్టర్లు, ఫీల్ట్ అసిస్టెంట్లు సరిగా చూడపడం లేదంటున్నారు. ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలీ డబ్బులు విడుదల చేయాలని మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పాకాల ఇసాక్ డిమాండ్ చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కూలీలను కలుపుకొని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట అందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో కొమ్ము ప్రకాష్, పొట్ట అనందం, మల్లేశం, స్వామి, రాజు, రాములు, మనపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**బెజ్జంకి, జూలై 9,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బండిపెల్లి సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదలను మోసం చేస్తుందన్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందన్నారు. నిరుపేదలకు, నిరుద్యోగులకు బిఆర్ఎస్ ఎల్లవేళాల అండగా ఉంటుందన్నారు.

## విద్యార్థులకు గొడుగులు పంపిణీ

**గుమ్మడిదల, జూలై 9 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం పంబాపూర్ పాఠశాల ప్రాంగణంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హర్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు రవినాయక్ ఆధ్వర్యంలో 58 మంది విద్యార్థిని విద్యార్థులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ట్రస్టు సభ్యులు రవి నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారికి కావాల్సిన అన్ని సదుపాయం సమకూరిస్తే చదువులో రాణిస్తారన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, తాజా మాజీ సర్పంచి కంజర్ల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఇస్తారి గంగాభాస్కర్, ఉపాధ్యాయులు, సౌమ్యనాయక్, సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇవో

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిష్టర్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సమయపాల పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదు

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదని గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ములుగు మండలం వంటిమామిడిలో అన్నసాగర్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి అందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేనియెడల ప్రతిపక్షాలను గ్రామాల్లో తిరగకుండా చేస్తామని అన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపిడివో

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట, రంగంపేట, తుక్కాపూర్, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు పరిశీలించారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. వర్షాలు పడకముందే రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలని, బ్లీచింగ్ ఫౌడర్ గ్రామ పంచాయితీల్లో నిలువ ఉంచుకోవాలన్నారు. మురికి ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ ఫౌండరన చల్లించాలని, ప్రతి గ్రామ పంచాయితీలో సుమారు 500-1000 ఆయిల్ బాల్స్ తయారు చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని మంచినీటి సరఫరా ట్యాంకులను ప్రతి శుక్రవారం శుభ్రం చేయిస్తూ క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల బిల్లులు వెంటనే చెల్లించాలి

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** నాలుగు నెలలుగా పాడి రైతులకు పాల బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని విజయ డెయిరీ పాల రైతు సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలకేంద్రమైన ములుగులో పాల కేంద్రం ముందు బిల్లులు చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాల బిల్లులు సమయానికి అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తుందని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. బిల్లులు చెల్లించక నాలుగు నెలలు అవుతుందని, వెంటనే ప్రభుత్వం పాల బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. లేనియెడల రహదారిపై ధర్నా చేయడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, పరశురాం, మహేష్, సతీష్, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**సంగారెడ్డి టౌన్, జులై 9, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెష్ పార్టీ చేసి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ద్వారకారవి డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు బిజెపి నాయకులతో కలిసి ద్వారకా రవి వనతి పత్రం అందచేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీని అమలు చేయలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు శివలింగుల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, అజయ్, లింగమూర్తి, శరత్, సతీష్, రాము, దుర్గయ్య, పోలీస్ శేఖర్, వెంకట్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్**

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం 75 వ వనమహోత్సవ కార్యక్రమంలో బాగంగా నర్సాపూర్ రాయరావు చెరువు సమీపంలో ఆయన చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్బంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ ఉందని అన్నారు. లేని పక్షంలో పర్యావరణం కాలుష్య మై ప్రజల జీవితాలు అనారోగ్య పాలవుతారని తెలిపారు. చెట్ల వల్లఎంతో ఉపయోగముందని వాటి ఆవవ్యకతను అందరు తెలుసుకొని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద ఒక మొక్క నైనా నాటి రక్షించాలని ఆయన సూచించారు. ఈమేరకు నర్సాపూర్‌రాయరావు చెరువు చుట్టుపక్కల మొక్కలను నాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు మున్సిఫల్ కమీషనర్ జైత్‌రామ్‌నాయక్, కౌన్సిలర్ లు బుచ్చేష్‌యాదవ్, పంబళ్ళ రాంచందర్, ఎరుకలి యాదగిరి, ఆంజనేయులు గౌడ్, మున్సిఫల్ మేనేజర్ మదుసూదన్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్ల మురళీ,వార్డు అధికారులు, జావాన్లు ఆర్‌పిలు, మున్సిఫల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, జూలై 9, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం 1వ వార్డులోని నేతాజీనగర్‌లో కౌన్సిలర్ కొంకటి నళినిరవి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వచ్చే తరాలు స్వచ్ఛమైన గాలి అంది ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకం ద్వార మాత్రమే కాలుష్యాన్ని నివారించవచ్చని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ ఇన్‌స్పెక్టర్ జాలిగం శంకర్,ఎన్విరాన్‌మెంట్ ఇం.నీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



ఉపాధ్యాయులను సన్మానించి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని శెల్గిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన చేసి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు మంజులాదేవి, నర్సప్ప, జ్యోతి, అంజయ్య, సాయిబబా, దీరజ్‌లను మంగళారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా పాఠశాలకు ఇతర పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రాజశేఖర్, అనితలను గ్రామస్థుల సమక్షంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

**బాసర ట్రిబుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక...**

మండలంలోని శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న 5 మంది విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులు ఎన్ అనిల్, సురేష్, జగపతి, జోసెఫ్, అభిలాష్‌లను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానంచి ఆశీర్వదించారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం



ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, జూలై 9, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 75వ ఆవిర్భావ దిన్సోవాన్ని మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద ఏబీవీపీ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి జండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అలుపెరకుండా ఏబీవీపీ కృషి చేస్తూ వస్తోందని మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. 1949 జులై 9న ఢిల్లీలో ఏబీవీపి సంఘాన్ని అధికారికంగా స్థాపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంగం మండల కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు రాజు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఎంఇవో తనిఖీ

**పాపన్నపేట, జూలై 9,ప్రభాతవార్త:** విద్యార్థులలో సామర్థ్యాల సాదనకు కృషి చేయాలని మండల విద్యాధికారి నీలకంఠం ఉపాధ్యాయులకు సూచించారు. పాపన్నపేటలోని ప్రాథమిక పాఠశాలను, ఉర్దూ మీడియం పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోధనలో సామర్థ్యాల సాధనకు కొత్త పద్దతులను పాటిస్తూ బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను ఈ సందర్భంగా ఎంఈఓ పరీక్షించారు. పాఠశాలలోనని రికార్డలను పరిశీలించారు.

## ప్రత్యేక అధికారిని సన్మానించిన ఎంపిడిఓ



మండల ప్రత్యేక అధికారిని సన్మానిస్తున్న సన్మానిస్తున్న ఎంపిడిఓ

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** మండలానికి ప్రత్యేక అధికారిగా నియామకం అయిన యం రఘు బాబు మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోగా ఎంపిడిఓ అలివేలు మంగ, అధికారులు సాదరంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రఘు బాబు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సమస్యలకు గురికాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వివేకానంద, ఏపిఎం వంశీకృష్ణ, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలికి సన్మానం

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సుజాత దంపతులను మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా పాఠశాల నుంచి బదిలీ అయిన శ్రీహరి కృష్ణ, ప్రకాష్, సురేష్, కృష్ణ, అనితలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే ఇతర పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన విజయలక్ష్మి, విజయ, కవిత, అరుణ, సూర్యరావు, రాజులను సన్మానించారు.



రిటైర్డ్ ఉపాధ్యాయురాలు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

**సిద్దిపేట అర్బన్, జూలై 9. ప్రభాతవార్త :**

మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశంలోనైనా బతకవచ్చునని టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిటిజన్ స్కూల్‌లో మంగళవారం గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటుపడితే జీవితాలు దుర్భరంగా మారుతాయన్నారు. విద్యార్థులు ఎవరూ చెడు అలవాట్లకు బానిసలు కావొద్దన్నారు.ఎవరైనా ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలైన, అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసుకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నంబరు 1930క కాల్ చేయాలన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పి ఒక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీజ,బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జి సుధాకర్, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ ఉపేందర్

**నర్మెటలో...**

నంగునూర్ మండలం నర్మెట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అధ్వర్యంలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, షీటీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మొదన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.

మహిళల భద్రతకు ఎల్ల వేళలా అందుబాటులోఉంటామని మహిళల భద్రత మాలక్ష్యమన్నారు. దేశంలో అమలవుతున్న నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్, షీటీమ్ బృందం కిషన్, సిబ్బంది మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేటలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

### ఎబివిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ కేవలం ఐదుగురు సభ్యులతో మొదలై, జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ "76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. అలాగే ఏబీవీపీ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సంగా జరుపుకుంటామని తెలిపారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్, సంపత్, కార్యకర్తలు వంశీ, మధు, దీక్షిత్, మహేష్, భాను, సతీష్, దేవదాస్, విష్ణు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నేతలు



మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ తదితరులు

**రామాయంపేట, జూలై 9, ప్రభాతవార్త :** మంగళవారం బిజెపి మెదక్ నియోజకవర్గ ఇంచార్జి, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ మైదానం వద్ద హాస్టల్ ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, ఒలిస దామోదర్‌రావు, జె. శంకర్‌గౌడ్, బండారి ఎల్లగౌడ్, బిజెపి మండల అధ్యక్షులు బానప్పగారి దయానందరెడ్డి, సతీష్‌రావు, లక్ష్మణ్, నరేష్ యాదవ్, స్వామి, అనిల్, నిజాంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

### రఘునందన్‌రావును సన్మానించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

**గజ్వేల్, జులై 9 (ప్రభాతవార్త):** మెదక్ పార్లమెంట్ సభ్యులుగా రఘునందన్‌రావు మొట్టమొదటిసారి గజ్వేల్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ జిల్లా సభ్యులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర ట్రెజరర్ రాఘవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ రాజు, ఇన్నారెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి-మండల ప్రత్యేక అధికారి

**మునిపల్లి, జూలై 9, ప్రభాతవార్త:** అధికారులు అభివృద్ధికి సహకరించాలని మండల ప్రత్యేక అధికారి బి రామాచారి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన మునిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రామాచారి మాట్లాడుతూ అధికారులు అంకిత బావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు సమస్యలకు గురికాకుండా ఎప్పటికి అప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందనరావు, పర్యవేక్షకులు రామలింగం, ఎంపిఓ నాగలక్ష్మి, ఏపిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రామాచారి



వేస్టేజ్ కంపెనీనుంచి కారును బహుమతిగా అందుకుంటున్న లతాశివరెడ్డికి

## కారు బహుమతి అందుకున్న లతారెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జూలై 9,ప్రభాతవార్త:** వేస్టేజ్ కంపెనీలో టీం వర్క్ చేసి లక్ష్యాన్ని అందుకున్న లతారెడ్డిని కంపెనీ వారు కారును మంగళవారం బహుమతిగా అందచేశారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిదేమి లేదని, నిరుత్సాహంతో ఉంటే ఏది మన దరికి చేరదని, సాధించాలనే పట్టుదల లక్ష్యం లక్ష్యాన్ని చేరుకునేలా చేస్తుందన్నారు. కార్య క్రమంలో వేస్టేజ్ విన్నింగ్ టీం ఇబ్రహిం, డిసిడి ప్రభాకర్, డిసిడి అజ్మద్దీన్ డైమండ్, డైరెక్టర్ శరణప్ప, స్టార్ డైరెక్టర్ పండరి మున్నూర్, శ్రీనివాస్ క్రౌన్ పాల్గొన్నారు.

## న్యాయవాదిని సన్మానించిన బార్ అసోసియేషన్

**సంగారెడ్డి టౌన్, జూలై 9, ప్రభాతవార్త:**



న్యాయవాదిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు

సంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నుకోబడి వైద్యనాథ్ పాటిల్‌ను సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాగి షుగర్ ఫ్యాక్టరీ సిడిసి చైర్మన్‌గా ఎండి షాదుల్

**కంగ్టి, జూలై 9ప్రభావార్త:** మాగి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌గా ఎం.డి.షాదూల్‌ను రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం సీడీసీ ఛైరన్మన్‌గా నియమిస్తునట్లు ఉత్తర్వులను జారీ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోఇ కంగ్టి మండలంలోని జంగి(బి)' గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం మాగిషుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన సీడీసీ ఛైర్మన్‌గా ఎంపిక చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా సీడీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎం.డి షాదుల్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఐటీ అండ్ బారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్‌కు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్‌మోహన్‌రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు డీసీసీ జనరల్ సెక్రటరీ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల అభివృద్ధి కోసం తనవంతు శయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఏజిపి నాథనియల్‌ను సన్మానించిన న్యాయవాదులు

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా(ఏజిపిగా) నియమితులైన అలిగి నాథనియల్‌ను మంగళవారం తోటి న్యాయవాదులు మంగళవారం ఘనంగా సన్మానించారు. నాథనియాల్‌ను న్యాయవాదులు గోపాల క్రిష్ణ, గోపాల్ ముదిరాజ్, అనూష, మల్లేశం, సోమశేఖర్ పాటిల్, ఇబ్రహీం, న్యాయవాది గుమస్తాలు ప్రభు, సురేష్ సిరిగిరి, రవికుమార్ తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



నాథ నియాల్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

# 25 కొత్త బస్సులు కేటాయించండి

**నారాయణఖేడ్ టౌన్, జూలై 9, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ డిపోకు కొత్తగా 25 బస్సులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర వాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి చేశారు. మంగళవారం హైద్రాబాద్‌లోని మినిష్టర్ కార్యాలయంలో మంతి పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి కలుసుకుని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ డిపోలో అవసరమైనన్ని బస్సులు లేక నియోజకవర్గ ప్రజలు నిత్యం ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సుల్లో చోటు లేక, సమయానికి రాకపోతుండటంతో ప్రమాదం అని తెలిసినా ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తూ నరకం అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు తమ రోజు వారి పనులు చేసుకునేందుకు బస్సులో ప్రయాణించాల్సి ఉంటుందని, అవసరమైనన్ని బస్సులు లేక ప్రజలు తమ పనులు చేసుకోలేకపోతున్నారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు నారాయణఖేడ్ డిపోకు కొత్తగా 25 బస్సులను మంజూరు చేయడంతో పాటు బస్సు డ్రైవర్లు, కండక్టర్లను భర్తీ చేయాలని మంత్రి దృష్టికి తీసుకుపోయానని, అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు, డ్రైవర్, కండక్టర్లను టిఎస్‌పిఎస్‌సి ద్వార పారదర్శకంగా నియామకాలు చేస్తామని హామి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు.



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## రేపటి ధర్నాను జయప్రదం చేయండి

**పుల్కల్, జూలై 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే ధర్నాను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి కార్మికుడిపై ఉందని జి.సాయిలు అన్నారు. మంగళవారం పుల్కల్‌లో మిషన్ భగీరథ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరిసిస్తూ, కార్మికుల కోరిక దినాన్ని(డిమాండ్స్ డే) ఈ నెల 10వ తేదీన దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయిలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదగిరి, నాగభూషణం, కృష్ణ, రాములు, ప్రభాకర్ లక్ష్మణ్, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు అందించి ఆదుకోండి



అధికారులకు వినతి పత్రం అందచేస్తున్న పంచాయతీ కార్మికులు

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** బకాయి వేతనాలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని పంచాయతీ కార్మికులు మంగళవారం అధికారులకు వినతి పత్రం అందచేశారు. మనూర్‌లోనని మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నుంచి 9 నెలల వేతనాలు చెల్లించలేదన్నారు. కార్మికులకు వేతనాలు అందించకుంటే ఆ కుటుంబాలు మూడుపూటలా ఎలా భుజిస్తారని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్మికులు నర్సింలు, సంజయ్, అంజి, తుకారాం, రాజు శంకర్, సునీల్, వీరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మాయిల్, బీరప్ప, బాలయ్య, శరణప్ప, కుమార్, శంకర్, దేవిడ్, చందర్, రూబేన్, ఆగమయ్య, సంజీవ్, బాలప్ప, రాజు, పాపారావు, జాన్, దేవయ్య, ప్రమోద్ కుమార్, వైద్యనాథ్ పాల్గొన్నారు.

## కబుర్లు వద్దు-హామీలు అమలు చేయడమే ముద్దు



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి కబుర్లుచెప్పి, అమలు కాని హామీలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల శాఖల కిసాన్ మోర్చా అధ్యక్షులు గొర్లిల్ల శివలింగం, యం మొగులయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శివలింగం, మొగులయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వవి మాణిక్‌రావు, పట్టణ, మండల అధ్యక్షులు కే శ్రీనివాస్, డి సుధాకర్, మోహన్‌రెడ్డి, సతీష్, హూసన్న గారి శ్రీశైలం, శ్రీకాంత్, అంబదాస్, కే కృష్ణ గౌడ్, వై నరసింహగౌడ్, పట్లోళ్ల సంగమేష్, పి వెంకటేశం, మహేష్ యాదవ్, భరత్, రమేష్, రాజేష్, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి ఎంపి రఘునందన్‌రావు రాక

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు పట్టణంలోని ఎన్ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కూచని సతీష్‌కుమార్ నేత తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎంపి రఘునందన్‌రావు మొదటిసారి సదాశివపేటకు వస్తున్నందున పార్టీ రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, మండల, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ మోర్చాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సతీష్‌కుమార్ నేత వినతి చేశారు.

## బాధితురాలికి త్రిష ఆర్థిక సహాయం

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన అయ్యవారి అలివేలమ్మ అనారోగ్యంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా కుమార్తె త్రిష మణికంఠ బాధితురాలికి రూ. 10వేలు కాంగ్రెస్ నాయకులతో పంపించారు. త్రిష మఠికంట అందచేసిన 10వేల నగదును అలివేలమ్మకు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సలహాదారులు శివకుమార్, మంబటి ప్రశాంత్, యూత్ అధ్యక్షులు బైరురవి, గొల్ల మల్లేశంలు అందచేశారు.

## నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంచండి

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :**

నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని రామాయంపేట మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ రైతులకు సూచించారు. మంగళవారం నాడు ఆయన మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం, ఎక్కువసార్లు భూమిని దున్నడం, పంట వ్యర్థాలను కాల్చడం, ట్రాక్టర్ కేజీవీల్‌తో లోతుగా దమ్ముచేయడం, సరైన పద్ధతిలో నీటిపారుదల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం, పంటల మార్పిడి చేయకపోవడం వంటి కారణాల చేత నేలలో సేంద్రీయ కర్బన పదార్థం తగ్గిపోతుందన్నారు. అందువల్ల పంటకు మేటు చేసేటువంటి సూక్ష్మజీవులు మరియు వానపాముల సంతతి తగ్గిపోవడం వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గడమే కాకుండా, నేల చౌడబారుతుందన్నారు. నీటిని నిలుపుకొని ఉంచుకునే శక్తి తగ్గుతుందని, ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ రైతులకు సేంద్రీయ కర్బన పదార్థ పెంపుపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. అందులో బాగంగా 60 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తూ పచ్చిరొట్ట విత్తనాలను నాటడం ద్వారా పచ్చిరొట్ట పంటలను పెంచడం వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పిస్తుందన్నారు. జీలుగా జనుము వంటి పంటలను భూమిలో విత్తి 40 నుండి 45 రోజుల తర్వాత వాటిని కలియ దున్నినట్లయితే ఒక ఎకరాకు 12 టన్నుల పచ్చిరొట్ట సేంద్రియ ఎరువు భూమిలో కలుస్తుందని, ఈవిధానం ద్వారా భూమిలో సేంద్రియ కర్బన పదార్థం పెరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పంట దిగుబడి పెరిగి రైతుకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.